RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 సోమవారం 05 ఆగస్టు 2024

Digital Edition

## యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ చైర్మన్ గా

# ఆనంద్ మహీంద్రా



**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయేయంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ చైర్మన్ ప్రముఖపారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా పేరును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. ఓకార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ స్కిల్ వర్సిటీ చైర్మన్గా వ్యహరించమని టెక్ మహీంద్రా గ్రూప్ సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రాను కోరినట్లు సీఎం తెలిపారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని.. రెండు, మూడు రోజుల్లో తన నిర్ణయం చెబుతానని పేర్కొన్నట్లు తెలిపారు. అయితే మరో రెండు రోజుల్లో ఆనంద్ మహీంద్రా.. వర్సిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది.

# గతం ఉన్న సెక్యూరిటీ నీ కొనసాగించాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**



వ్యక్తిగత భద్రత విషయంలో ఏపీ హైకోర్టునుఆశ్రయించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి. గతంలో తనకు ఉన్న సెక్యూరిటీని కొనసాగించేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని వైఎస్ జగన్ పిటిషన్లో కోరారు. అలాగే, కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా సెక్యూరిటీని తొలగించినట్టు ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాగా, తాజాగా ఏపీ హైకోర్టులో వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. గతంలో తనకు ఉన్న సెక్యూరిటీ కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్లో వైఎస్ జగన్ కోరారు. ఇదే సమయంలో ప్రభుత్వం ఏకపక్షంగా తనకు ఉన్న సెక్యూరిటీ తొలగించినట్టు తెలిపారు. తనను అంతమొందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, తనకు ఉన్న ప్రాణహాని ఉన్న అంశాన్ని పరిశీలించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిదని తెలిపారు. తనకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని పిటిషన్లో పేర్కొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రతకోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు

**మన సాక్షి గొంతుక డెస్క్**




రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పరిశుభ్రతకోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించింది. 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'కి స్కూళ్ల పరిశుభ్రత బాధ్యతలను అప్పగించింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్రాంటు మంజూరు చేసిన ప్రభుత్వం.. పాఠశాలల నిధులకు అదనంగా ఈ గ్రాంట్ను కేటాయించినట్లు తెలిపింది. పాఠశాలల్లో పరిశుభ్రత కొరవడిన నేపథ్యంలో పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం ఈ గ్రాంట్ను మంజూరు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు విడుదల చేశారు. 30మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు రూ.3వేలు గ్రాంటుగా ఇవ్వనుంది. అలాగే, 31 నుంచి 100మంది విద్యార్థులున్న స్కూళ్లకు రూ.6వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.8వేలు, 251 నుంచి 500 లోపు విద్యార్థులుంటే రూ.12వేలు, 501 నుంచి 750 మంది ఉంటే 15వేలు, 750మంది కంటే అధికంగా ఉన్న స్కూళ్లకు రూ.20వేలు చొప్పున గ్రాంటుగా ఇవ్వనుంది. మొత్తం పది నెలల కాలానికి ఒకేసారి నిధులు విడుదల చేయనుంది

# హైదరాబాద్ను అభివృద్ధి చేద్దాం కదిలిరండి

**మన సాక్షి గొంతుక డెస్క్**



హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం, రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు.

హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి...' అన్నారు. సాఫ్ట్వేర్, ఫార్మా, వ్యాక్సిన్లు, హెల్త్కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# కాగ్నిజెంట్ కొత్త సెంటర్

## -10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్.. 15 వేల మందికి ఉద్యోగాలు

## -అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం

**మన సాక్షి గొంతుక డెస్క్**



ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు, అధికారుల బృందం కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ గారు, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. భేటీలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ గారు అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కాగ్నిజెంట్ కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని రవికుమార్ గారు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ మరియు క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై ఈ కొత్త సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా ఐటి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని సీఎం అన్నారు.

హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి గారు చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్ని స్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

## టీజేయూ ఆధ్వర్యంలో నూతన వైద్యాధికారి కి సన్మానం

**జులై 5 మన సాక్షి గొంతుక**



ఆత్మకూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చిన మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ని టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు,గోరు వెచ్చని నీటిని తాగాలని సూచించారు, మీ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు,ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు అనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు,టీజేయూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్,టీజేయూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్,టీజేయూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్,టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్, టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్,మాతంగి శివ తదితరులు పాల్గొన్నారు,

## టీజేయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కి సన్మానం

**జులై 5 మన సాక్షి గొంతుక**



ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయానికి ఇటీవల బదిలీపై వచ్చిన ఎంపీడీవో రాములు నాయక్ ని టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఒక వారం రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలల్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని జర్నలిస్టులు ప్రజలకు అవగాహన కలిగే విదంగా తోడ్పాటు అందించాలని కోరారు,ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు,టీజేయూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్,టీజేయూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్,టీజేయూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్,టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్,టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్,మాతంగి శివ తదితరులు పాల్గొన్నారు,

## అసాంఘిక కార్యకలాపాల నుండి
# బతుకమ్మ కుంటను కాపాడండి

**జనగామ పట్టణ సీఐ రఘుపతి రెడ్డి కి వినతి పత్రం అందించిన వాకర్స్ అసోసియేషన్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

అసాంఘిక కార్యకలాపాల నుండి బతుకమ్మ కుంటను కాపాడండి అని జనగామ పట్టణ సీఐ రఘుపతి రెడ్డి కి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వాకింగ్ చేసుకోవడానికి,సేద తీరడానికి,యోగా ఇతర వ్యాయామాలు చేసుకోవడానికి అనువుగా ఉన్న గ్రౌండ్ బతుకమ్మకుంటలో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి బాటిల్స్ ను పగలగొట్టడం,సిగరెట్ల తో పాటుగా ఇతర మాధక ద్రవ్యాలను సేవించడం మరి ముఖ్యంగా కొంతమంది యువత యువతులతో అసభ్య కార్యక్రమాలకు పాల్గొనుటకు గ్రౌండ్ కు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు.తద్వారా వాకర్స్ మరియు ఇతర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.కావున తగు చర్యలు తీసుకోవాలని సీఐ ని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరు వెంకటేశ్వర్లు,మేడ శ్రీనివాస్,సిద్ధం శివ,పిట్టల సురేష్,గొలుసుల దుర్గేష్,వెంపటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే బతుకు సంతకం పుస్తకం ఆవిష్కరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (ఆగస్టు 5):**



జిల్లాలోని నర్మెట్ట మండలం మచ్చుపహాడ్ గ్రామంలో శ్రీకరాదుల వెంకటరెడ్డి ఆర్ట్స్ ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో

హనుమకొండ వాసి ప్రముఖ రచయిత్రి,గాయని శ్రీమతి అరుణ కీర్తి పతాక రచించిన బతుకు సంతకం పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ జనగామలో సొమవారం కవులు,కళాకారులు ఆవిష్కరించారు.మంగళవారం ఉదయం 11:30 గంటలకు సంస్థ గౌరవ సలహాదారులు,వరంగల్ పూర్వ మేయర్ డాక్టర్ టి రాజేశ్వర రావు బతుకు సంతకం పుస్తకం ఆవిష్కరణ చేస్తారు.ఆయుర్వేద వైద్య నిపుణులు,డాక్టర్ ఎ.సమ్మి రెడ్డి రాంపల్లి మల్లికార్జున రావు సభకు అధ్యక్షత వహిస్తారు.అడ్వకేట్ సౌమిత్రి లక్ష్మీనాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరౌతున్నారు.ప్రపంచ శాంతి పండుగ వ్యవస్థాపకులు,ప్రముఖ కవి మహమ్మద్ సిరాజుద్దీన్ పుస్తక సమీక్ష చేస్తారు.అతిథులుగా సంస్థ ప్రధాన కార్యదర్శి గంకిడి మల్లారెడ్డి,కవి,గాయకులు కరాదుల జనతా ప్రభంజన్ రెడ్డి,భార్గవ రామ్ రెడ్డి పాల్గొంటున్నారు.అధిక సంఖ్యలో సాహితీ మిత్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరుణ కీర్తి పతాకారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కవులు,కళాకారులు జి.కృష్ణ,లగిశెట్టి ప్రభాకర్,అయిలా సొమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,పొట్టబత్తిని భాస్కర్,డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్,గడ్డం మనోజ్ కుమార్,అంబాల శివనాద్ గౌడ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**బీజేపీ దళితమోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట/రఘునాథ పల్లి:**

దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్(మాజీ ఎమ్మెల్యే) సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ దళిత మోర్చా నర్మెట్ట మండల అధ్యక్షులు బుచ్చుల కొమురెల్లి అధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలైన అంబేడ్కర్ అభయ హస్తం కింద ఎస్సీ కుటుంబానికి 12 లక్షలు దళిత (బందులాగ)ఇవ్వాలన్నారు.అలాగేదళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు సం.నికి రూ.1000 కోట్లు ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ విజయ్,బిజెపి మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రామగుండం యాదగిరి,సీనియర్ నాయకులు రంగు మురళి,పాతూరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**రఘునాథపల్లి మండలంలో.......**

దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని దళిత మోర్చా రఘునాథపల్లి మండల అధ్యక్షులు ఉడుగుల మహేష్ అధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు పసుల అశోక్ హాజరయ్యి దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు,జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్,జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్,కల్పగురి ప్రభాకర్,ధ్యావర రాజు,మల్కాపురం శ్రీకాంత్,బోళ్ల అఖిల్,దీరావత్ కిషన్,బానోతు చందర్ నాయక్,ఉడుత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత హరి సింగ్ నాయక్
# కుటుంబాన్ని పరామర్శించి

**చిత్రపటానికి మంత్రి పూలమాలతో నివాళులు అర్పించిన**

**మంత్రి తుమ్మల,నాగేశ్వరరావు,**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ**



కాంగ్రెస్ నేత హరి సింగ్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి రఘునాధపాలెం మండలం పంగిడిగ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్,నేత హరి సింగ్ నాయక్ గారి తల్లిఇటీవల,మరణించారు.విషయం,తెలుసుకున్నమంత్రి,తుమ్మల,నాగేశ్వరరావు,హరి సింగ్,గారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా హరి సింగ్ గారి తల్లి చిత్రపటానికి మంత్రి పూలమాలతో నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతి,తెలియజేసినారు మంత్రి వెంట పంగిడి కాంగ్రెస్ నాయకులు, జిల్లా నేతలు ప్రజాప్రతినిధులు హరి సింగ్ నాయక్ గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు

## బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాస్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:**

జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి సోమవారం మధ్యాహ్నం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని చెప్పారు.ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవచ్చు అన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో సేవలందిస్తానని శాంతి భద్రతల విషయంలో అందరు సహకరించాలని ఆయన కోరారు.జనగామ రూరల్ సర్కిల్ పరిధిలోని చిల్పూర్,లింగాల ఘన్పూర్,రఘునాథపల్లి మండల ప్రజలు ఏ సమస్యలున్న తమ వద్దకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అని ఆయన తెలిపారు.




# జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

## ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

## ఘనంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లాలోని ప్రతీ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం నాడు జనగామ జిల్లాలో కలెక్టర్ ఘనంగా ప్రారంభించారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పల్లెలు,పట్టణాల్లో పరిశుభ్రతను,పచ్చదనాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమం ద్వారా చర్యలు చేపట్టారు.ఐదు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం ద్వారా ప్రణాళికాబద్ధంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.నా గ్రామం - నా గౌరవం అనే నినాదంతో పారిశుధ్య,వనమహోత్సవ కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లాలోని యశ్వంతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి,మండల ప్రత్యేక అధికారులు,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,విద్యార్థులు,గ్రామ ప్రజలతో మమేకమై డప్పుదరువుల నడుమ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జనగాం మండలం శామీర్పేట్ గ్రామ పంచాయతీలో పారిశుధ్యం,శ్రమదానం కార్యక్రమాలు చేపట్టి,గ్రామ ప్రజలతో సమావేశమై మాట్లాడారు.గ్రామ పంచాయతీల ద్వారా వీధి కుక్కలను గుర్తించి,వాటిని పట్టుకొని,యానిమల్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం,నిబంధనలను అనుసరిస్తూ వాటికి రేబీస్ వ్యాక్సిన్ ఇస్తున్నట్లు, వీధి కుక్కల జనన నియంత్రణకు ఆపరేషన్స్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.2500 జనాభా కలిగిన గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఇప్పటివరకు 300 ఇళ్ళలో విష జ్వరాల సర్వేను చేపట్టినట్లు తెలిపారు.వానాకాలం దృష్ట్యా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే ఆసుపత్రిలో చూపించుకోవాలని,మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు.అలాగే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, తదితర వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించి, సంబంధించిన టెస్టులు చేయించుకోవాలని,అందుకు తగిన ఔషధాలు ఉపయోగించాలని సూచించారు.పరిసరాలను,ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తడి,పొడి చెత్తను వేర్వేరుగా చెత్తను సేకరించే వాహనాల్లో వేయాలన్నారు.వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని,కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ గ్రామానికి వచ్చినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అదే విధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,గ్రామ పంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు.పిల్లలందరూ చేతుల పరిశుభ్రతపై జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీపీఓ స్వరూప,ఇంచార్జి జెడ్పీ సీఈవో సరిత,డీఎంఓ నరేందర్,సంబంధిత అధికారులు,సిబ్బంది,గ్రామ ప్రజలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





## గుబ్బ సుదర్శన్ గుప్తా కూతురు పై చదువుల నిమిత్తం విదేశీయాన ప్రయాణం సందర్భంగా

## వారికి శుభాకాంక్షలు తెలియజేసిన లింగందన గ్రామ వాసులు



మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం లింగ%శీ%ధన గ్రామ నివాసి గుబ్బ.సుదర్శన్ గుప్తా వారి కూతురు పై చదువుల కోసం అమెరికా పర్యటనకు బయలుదేరుతున్న సందర్భంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ శంషాబాద్ లో వారిని కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన లింగందన వాసులు, నాగిళ్ల వెంకట్,పంది శ్రీనివాస్ రెడ్డి, బీ.సుకుమార్ రెడ్డి,కే.సత్యనారాయణ రెడ్డి, రాజమోని.రవీందర్ గౌడ్, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పై చదువుల కోసం అమెరికా బయలుదేరుతున్న,మన దేశానికి మన రాష్ట్రానికి లింగం ధన గ్రామానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.

# సస్పెండ్ కాదు సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలి

డీ ఐ (డిటెక్టివ్ ఇన్స్పెక్టర్) రామ్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలి

చట్టం ముందు అందరు సమానం అనే భావన ప్రజల కల్పించాలి

బలవంతంగా నేరం ఒప్పుకోమని కస్టోడియల్ టార్చర్ , చేయడం హేయమైన చర్య

మగ పోలీసులు దాడి చేస్తే లేడీ కానిస్టేబుల్ ఎలా సస్పెండ్ చేస్తారు

దళిత మహిళల పై దాడిని ఖండించిన బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్



**మనసాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**

షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో దళిత మహిళ సునీత పై దాడిని ఖండిస్తూ షాద్ నగర్ బిఎస్పి నేతలు ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాతుల్ని పరామర్శించారు, ఈ సందర్భంగా షాద్ నగర్ బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, బలవంతంగా నేరం ఒప్పుకోమని కస్ట్రోడియన్ టార్చర్ చేస్తూ చిత్రహింసలకు గురిచేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని మరియు నలుగురు కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయడమే కాకుండా సర్వీస్ నుండి రిమూవ్ చేయాలన్నారు, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతోపాటు బిఎన్ఎస్ - 2023 చట్టం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు, ఇలాంటి వ్యక్తులపైన కేసులు నమోదు చేసి సర్వీస్ నుండి రిమూవ్ చేస్తేనే చట్టం ముందు సమానమని భావన కల్పించాలని, లేనిపక్షంలో పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందన్నారు, కేసులను పరిశోధిస్తూ సాక్షాలు కోర్టులకు సమర్పించడం పోలీసుల విధి , పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకొని శిక్షించడం తప్పే నన్ను విషయం చట్టం చెబుతుందన్నారు, ఇలాంటి చీడపురుగుడం వల్ల పోలీస్ వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందన్నారు, మహిళను ఆమె కొడుకును, అదే విధంగా భర్తను విచారణ పేరుతో పిలిచి కొట్టడం నేరమని, మగ పోలీసుల ముందు మహిళని చూడకుండా బట్టలు విప్పించి నిక్కర్ వేసుకోవాలనడం హేయమైన చర్య అని , సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గారిని మరియు తెలంగాణ డిజిపి వారిని ఈ విషయంపై లోతైన విచారణ జరిపి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, అదేవిధంగా బాధితురాలు తనపై దాడి చేసి చిత్రహింసల గురి చేసింది మగ పోలీసులేనని చెప్తుందని ఇప్పుడు సోషల్ మీడియాలో లేడీ కానిస్టేబుల్ అఖిలను సైతం సస్పెండ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయని, బాధితురాలు స్టేట్మెంట్ రికార్డ్ చేసి నిజాలు ఏంటో తెలుసుకోవాలని, కానిస్టేబుల్ అఖిల సస్పెన్షన్ విషయంలో సిపి సైబరాబాద్ గారు తెలంగాణ రాష్ట్ర డిజిపి,పునరాలోచన చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో షాద్నగర్ బిఎస్పి పార్టీ నేతలు గుండేటి నర్సింలు , మణుగూరు రాంప్రసాద్ గౌడ్, సొంటె శ్రీనివాస్, శివగల ఆంజనేయులు, అంతారం శ్యామ్, దొడ్డి చందు, పత్రికా విలేకరులు బి రమేష్ తదితరులు పాల్గొన్నారు





# సిపిఎం విరాళాల సేకరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం వాయనాడు లో తీవ్ర వర్షం వలన అక్కడి ప్రజలు అతలాకుతలమై తీవ్ర ఇబ్బందులు పడుతూ అనేకమంది ప్రజలు చని పోవడం, మిగతా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో,విరాళాలు సేకరణ చేపట్టి వారికి అండగా ఇక్కడి మండల ప్రజల వద్ద విరాళాలు సేకరించి దాదాపు,5051 రూపాయలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా విరివిగా విరాళాలు ఇచ్చినటువంటి ప్రజలకు దాతలకు ధన్యవాదాలు తెలుపుతున్నాము, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండకింది బాల నారాయణ, బైరగోని బలరాములు, కంత్రి ఐలయ్య, నరసింహస్వామి, ప్రభాకర్, కే కృష్ణ ,కే విజయ్, కొలువురు శ్రీలత, బందారపు నాగమణి ,బందార పోచమ్మ, పస్తం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు .



# నాయకుడిగా వెన్నంటే ఉండి నడిపించండి

**-జాడి రాజేందర్, చెన్నూరు మండల కాంగ్రెస్ యూత్ పార్టీ ప్రెసిడెంట్**

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 05. (చెన్నూర్)**



చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను నియోజకవర్గంలోని యువత వెన్నంటే ఉండి నడిపిస్తే, రానున్న రోజుల్లో యువత పక్షాన నిలిచి సేవకుడిగా ప్రతీ ఒక్కరికీ సేవ చేస్తానని చెన్నూరు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు జాడి రాజేందర్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ, అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు చేస్తున్న అన్యాయాలను నిరంతరం ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలిచి ఎందరో నిరుపేదలకు తన వంతుగా సేవ చేసానని, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనను ఈ నెల 10న నిర్వహించబోయే చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపిస్తే రానున్న రోజుల్లో యువతకు అండగా ఉంటూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తూ, సమస్యలపై పోరాటం చేస్తానని, స్వార్థం, పక్షపాతం చూపించకుండా అన్ని రంగాల ప్రజలకు సేవ చేస్తానని రాజేందర్ పేర్కొన్నారు.

# ఎస్సైని సన్మానించిన మార్కెట్ చైర్మన్.



**మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లాబచ్చన్నపేట నూతనంగా చేర్యాల మార్కెట్ చైర్మన్ గా నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, ఎన్నికైన సందర్భంగా, బచ్చన్నపేట మండల ఎస్సై సతీష్ కుమార్ ని, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్ఐ సతీష్ కుమార్, నూతన మార్కెట్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జంగిటి నరేష్ ,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల రుణమాఫీని డిసెంబర్ 9నే పూర్తి చేస్తామని ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రగల్భాలు పలికింది

ఒక్కో విడతకు పేపర్ ప్రకటనల కోసం 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు

రుణమాఫీ కాని రైతులు మొబైల్ నెంబర్ 8374852619 కు వివరాలు వాట్సాప్ ద్వారా చేరవేయండి

లి తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద




ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు గౌరవంగా బతకగలమని గుండె మీద చేయి వేసుకుని చెప్పేలా కేసీఆర్ అన్ని చర్యలు తీసుకున్నారు

కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం ఇచ్చి సంపూర్ణ రక్షణ వలయం ఏర్పాటు చేశారు

వ్యవసాయ శాస్త్రవేత్త దివంగత స్వామినాథన్ సైతం కేసీఆర్ తీసుకున్న చర్యలను మెచ్చుకున్నారు.రైతుబంధు సాయంతో పాటు కేసీఆర్ రెండు విడతలుగా రైతు రుణమాఫీ చేశారు

రూ. 2 లక్షల రుణమాఫీని డిసెంబర్ 9నే పూర్తి చేస్తామని ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రగల్భాలు పలికింది.తర్వాత మార్చి అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం జూలైలో రుణమాఫీ మొదలు పెట్టింది

రూ. లక్ష లోపు రుణమాఫీకి ప్రభుత్వం కేటాయించిన మొత్తం 6 వేల కోట్ల రూపాయలు మాత్రమే లక్షన్నర లోపు రుణాలకు ప్రభుత్వం కేటాయించింది 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే,రైతుభరోసా అమలు చేస్తే 30 వేల కోట్ల రూపాయలు అవుతుంది రైతుబంధు, రైతుభరోసా ఎగ్గొట్టారు.కేసీఆర్ రైతుబంధు కింద ఒక విడతకు ఇచ్చిన మొత్తం 7,300 కోట్ల రూపాయలు.మేము రుణమాఫీ చేసినప్పుడు ఇప్పటిలాగా పేపర్లలో ప్రకటనలు ఇచ్చుకోలేదు.ఒక్కో విడతకు పేపర్ ప్రకటనల కోసం రెండు వందల కోట్లు ఖర్చు పెట్టారు. కేసీఆర్ ఇలాంటి ప్రకటనలకు అప్పుడు దూరంగా ఉన్నారు.రైతుల సంబరాలు ఎక్కడ? బ్యాంకుల దగ్గర రైతులు ఆందోళనలు చేస్తున్నారు. చిన్న, చిన్న సాకులతో రైతు రుణమాఫీని ఎగ్గొడుతున్నారు గ్రామాల్లో లక్ష లోపు రుణమాఫీ కాని వారు చాలా మంది ఉన్నారు గ్రామాలకు కాంగ్రెస్ నేతలు వస్తారా? రుణమాఫీ కాని వాళ్ళను చూపిస్తాం మాటల్లో ఏ కొర్రీలు లేవంటున్నారు.. క్షేత్ర స్థాయిలో అనేక కొర్రీలు పెడుతున్నారు.ఈ ప్రభుత్వం మీద రైతులు భ్రమలు తొలగించుకోవాలి సోమవారం నుంచి తెలంగాణ రైతాంగానికి ఓ విజ్ఞప్తి చేయదలుచుకున్నాం.అర్హులై ఉండి ఇప్పటి దాకా లక్ష, లక్షన్నర లోపు రుణాలు మాఫీ కాని వారు ఫిర్యాదులు చేసేందుకు తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేస్తున్నాం.రుణమాఫీ కాని రైతులు మొబైల్ నెంబర్ 8374852619 కు వివరాలు వాట్సాప్ ద్వారా చేరవేయండి.మాకు వచ్చిన సమాచారాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళతాం,రైతుల సంఖ్యపై కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెబుతోంది.60 లక్షల మందికి పైగా రైతులు రుణాలు తీసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంఖ్యను తక్కువ చేసి చూపుతోంది.రైతుల సంఖ్య ఎందుకు మాయమైంది?ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం రుణమాఫీకి ఇంకా 18 వేల కోట్ల రూపాయలు కావాలి.ఈ డబ్బులను సీఎం రేవంత్ రెడ్డి అమెరికా నుంచి డాలర్ల రూపంలో తెస్తారా ఏమో చూడాలి.రైతుభరోసానే కాదు.. ఎవ్వరికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో భరోసా లేదు.రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టిన ప్రభుత్వం దేశంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే రైతు భరోసాపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.. ఏమైంది?కేబినేట్ సబ్ కమిటీ రిపోర్టు ఏమైంది?కేసీఆర్ హయాంలో ఇచ్చినట్టే రైతుబంధుపై ఎలాంటి ఆంక్షలు ఇవ్వకుండా అమలు చేయాలి

# పరిసరాలు శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.



**ఎంపీడీవో మల్లికార్జున్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో బచ్చన్నపేట ఎంపీడీవో మల్లికార్జున్, స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్, పాల్గొని మాట్లాడుతూ,ప్రకృతి పచ్చ ధనం ఉండాలని,ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు,ప్లాస్టిక్ కవర్ వద్దు కాటన్ సంచి ముద్దు, రోడ్లపై చెత్త వేయకు పర్యావరణన్ని పాడు చేయకు అనే స్లొగన్స్ తో అవగాహన కల్పించి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అవగాహన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మరింత ఆరోగ్యంగా గ్రామాలు ఉంటాయని,గ్రామాల్లో అంతర్గత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్ట వచ్చని,దోమలు అధికంగా నివసించే నీటి నిలువలు ఉండే ప్రదేశాలను శుభ్రంగా చేసుకోవాలని,ప్లాస్టిక్ డ్రమ్స్, టైర్లు,చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త వహించాలని అన్నారు,గ్రామ పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా సైడ్ కాలువలు పరిశుభ్రం చేయించాలని,వాటర్ లీకేజ్ ఉంటే సరి చేయాలని,బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ షెడ్యూల్ ప్రకారం చేయించాలని అన్నారు,అనంతరం గ్రామంలోని తడిచెత్త పొడి చెత్త వేరుచేసి ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళిక తో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అల్వాల రాధా ఎల్లయ్య, గుర్రపు బాలరాజు, దిడ్డిగా రమేష్, గోలి గుత్తి రాజు, కూరాకుల రవి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్ కాదు.. ఇది లాఠీ పోలీస్

## పోలీసు బాధిత మహిళలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రూ. 1లక్ష తక్షణ సాయం

బాధితురాలని పరామర్శించిన ఎమ్మెల్సీ సురభి వాణీ, మాజీ ఎంపీ మంద జగన్నాథం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు తమ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీసులు ఉండరని.. లాఠీ పోలీసులు మాత్రమే ఉంటారని చెప్పారని అది షాద్ నగర్ పోలీస్ నిజం చేశారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో హరిజన వాడకు చెందిన సునీతను పోలీసులు దొంగతనం కేసులో చిత్రహింసలకు గురి చేశారన్న ఆరోపణలపై ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సారధ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ సురభి వాణి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ జగన్నాథం తదితర స్థానిక బీఆర్ఎస్ నాయకుల బృందం బాధితురాలు సునీతను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున తక్షణ సాయం కింద ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి 1 లక్ష రూపాయలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ తో సునీత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు మరో ఐదు మంది కానిస్టేబుల్స్ ప్రవర్తించిన తీరును బాధితురాలు సునీత వారికి వివరించింది. చాలా అవమానీయంగా కొట్టారు.. సబితా ఇంద్రారెడ్డిదళిత మహిళ సునీతను పోలీసులు చాలా అవమానియంగా కొట్టారని స్థానిక మీడియా ముందు సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. ఒక ఆడపిల్లకు మగ పోలీసులు ఇలా చిత్రహింసలకు గురి చేయడం సబబు కాదని ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అని ఆమె ఖండించారు. పోలీసులు సిఐ రాంరెడ్డిని కంటితుడుపు చర్యగా అటాచ్ చేశారని మిగతా ఐదు మంది కానిస్టేబుళ్లపై ఎందుకు చర్య తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మరియమ్మ అనే మహిళను చిత్రహింసలకు గురి చేస్తే సదరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ తో పాటు ఇతర సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించడం జరిగిందని గుర్తు చేశారు. సంఘటన జరిగినప్పటి నుండి ఇప్పటివరకు సునీతకు ఎందుకు మంచి వైద్యం ఇప్పించలేదని పోలీసులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అత్యాచారాలు అఘాయిత్యాలు మానభంగాలు ఎక్కువైపోయాయని అన్నారు. ఈ సంఘటనపై స్థానిక ఏసీపీకి నివేదిక అందించడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని ఆమె మీడియాతో ప్రశ్నించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చేజారిపోయిందని ఆమె వాపోయారు. సునీత కుటుంబాన్ని ఆదుకొని ఆమెపై దాడి చేసిన పోలీసులను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సీఎం అండ చూసి పోలీసులకు పొగరెక్కింది సీఎం రేవంత్ రెడ్డి అండ చూసుకొని తెలంగాణ పోలీసులకు పొగరెక్కిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలతో విమర్శించారు. సునీత నోటివెంట నిజాలు వింటుంటే తమకు బాధ కలుగుతుందని అన్నారు. సిఐ రాంరెడ్డికి నమస్తే పెడితే బాధితురాలు గుండెలపై బూటు కాలుతో తన్నిన సిఐ రాంరెడ్డి తీరు గర్హనీయమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, హెూంమంత్రి ఒక్కడేనని ఆయన అండ చూసుకొని పోలీసులు ఇలా చెలరేగిపోతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సీఎంను చూసుకొని మరోవైపు అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే దానం నాగేందర్ నీ అమ్మ తోలు తీస్తా అంటూ సాటి సభ్యులను బెదిరిస్తూ రౌడీయిజం చేస్తుంటే స్పీకర్ మౌనంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై గౌరవం లేకుండా ఇద్దరు మహిళ ప్రజాప్రతితులపై నోరు పారేసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఇలాంటివి సాధారణమే అని అన్నారు. సాయంత్రం ఆరు దాటితే ఆడపిల్లలు పోలీస్ స్టేషన్లో విచారణకు తీసుకోకూడదని విషయం పోలీసులకు తెలియదా పోలీసు కమిషనర్, డిసిపి, ఏసీపీలు ఏం చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. విచారణ సమయంలో మహిళా పోలీసులు ఏమయ్యారని ప్రశ్నించారు. వేల కోట్ల కుంభకోణం చేసిన వారిని ఇలా ఇంటరాగేషన్ చేసి కొడతారా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు సవాల్ విసిరారు. బాధిత మహిళలకు ఒక కోటి రూపాయలు ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

మన సాక్షి గొంతుక, ఆగస్టు 05. (చెన్నూర్)



జనని మల్టీ స్పెషాలిటీ ప్రయివేటు ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ నాయక్ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో విష జ్వరాలు సోకి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఇట్టి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, ఆధునాతన పద్ధతిలో అన్ని వర్గాల ప్రజలకు తమ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని విశాల్ పేర్కొన్నారు.

# రెడ్డి యూత్ సంఘం ఎన్నిక

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేటమండలం.**



జనగాం జిల్లాబచ్చన్నపేట మండలంలోని ఆదర్శ రెడ్డి యూత్ సంఘం నూతన ఎన్నిక నిర్వహించగా,అధ్యక్షుడిగా పందిపెల్లి రాజు రెడ్డి,ఉపాధ్యక్షుడిగా, వడ్డేపల్లి యాకం రెడ్డిప్రధాన కార్యదర్శిలు,పడిగల కరుణాకర్ రెడ్డి, కవ్వం రాజిరెడ్డికోశాధికారి,అట్లా సందీప్ రెడ్డిగౌరవ అధ్యక్షులు,లక్కిరెడ్డి చంద్రారెడ్డిసలహాదారులు,జిల్లెల్ల దుర్గా ప్రసాద్ రెడ్డి, కామెడీ శ్రీనివాస్ రెడ్డి,కవ్వం కరుణాకర్ రెడ్డి, అనంతరం కమిటీ సభ్యులందరూ నూతన అధ్యక్షుని శాలువాతో సన్మానించారు, అనంతరం,అధ్యక్షుడు పంది పెల్లి రాజు రెడ్డి మాట్లాడుతూ,ఆదర్శం రెడ్డి యూత్ సంఘం ముందుకు తీసుకెళ్లి సంఘం అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.